GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in


# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 372 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 21-07-2025 | పేజీలు : 3

# నేటి నుండి పార్లమెంట్ సమావేశాలు



అఖిలపక్ష సమావేశం

## బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం

## వాడీవేడీగా అఖిలపక్ష సమావేశం

**టీమీడియా, జులై20, ఢిల్లీ బ్యూరో :**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు కేంద్ర ప్రభుత్వం ఆదివారం ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశంలో ప్రతిపక్షాలు బిహార్?లో కొనసాగుతున్న ఓటర్ల ప్రత్యేక పునర్విశ్లేషణ ప్రక్రియ (ఎస్ఐఆర్), పహల్గాం ఉగ్రదాడి, భారత్- పాక్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ గురించి ట్రంప్ చేసిన వ్యాఖ్యలు సహా పలు అంశాలను లేవనెత్తాయి. కేంద్ర మంత్రి, రాజ్యసభ నాయకుడు జేపీ నడ్డా అధ్యక్షతన జరిగిన ఈ అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్, బీజేపీ, ఆప్, సహా పలు రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. ఈ క్రమంలో సభ సజావుగా సాగడానికి సహకరించాలని విపక్ష పార్టీలను కేంద్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.



### 'ఆ అంశాలను అఖిలపక్ష సమావేశంలో లేవనెత్తాం'

బిహార్?లో ఓటరు జాబితాల సవరణ (ఎస్ఐఆర్) తాలుక పోల్ స్కామ్, భారత్- పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యల గురించి వివరణ వంటి అంశాలను అఖిలపక్ష సమావేశంలో లేవనెత్తినట్లు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ తెలిపారు. ఇండియా కూటమి లోక్?సభ ఎన్నికలకు మాత్ర మేనని, ఆప్ సొంతంగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.

### 'ఆ అంశాలపై పార్లమెంట్?లో మోదీ ప్రకటన చెయ్యాలి'

పహల్గాం ఉగ్రదాడి, బిహార్?లో ఎస్ఐఆర్, భారత్- పాక్ మధ్య కుదిరిన కాల్పుల ఒప్పందంపై ట్రంప్ వ్యాఖ్యలు తదితర అంశాలను అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్ లేవనెత్తిందని ఆ పార్టీ ఎంపీ గౌరవ్ గొగోయ్ తెలిపారు. కాంగ్రెస్ లేవనెత్తిన కీలక అంశాలపై ప్రధాని మోదీ పార్లమెంటులో ప్రకటన ఇవ్వాలని కోరామన్నారు.

### 'శాంతి భద్రతలను కాపాడడంలో బీజేపీ విఫలం'

ఒడిశాలో శాంతిభద్రతలను కాపాడడంలో బీజేపీ సర్కార్ పూర్తిగా విఫలమైందని బీజేడీ ఎంపీ సస్మిత్ పాత్రా వ్యాఖ్యానించారు. శాంతి భద్రతలను పరిరక్షణలో ఒడిశా సర్కార్ నిస్సహాయంగా ఉండిపోయిందన్నారు. "ఒడిశాలో బీజేపీ సర్కార్ శాంతిభద్రతలను పూర్తిగా దెబ్బతీస్తున్నట్లు కనిపిస్తోంది. రాష్ట్రంలో మహిళలు, బాలికలపై నేరాలు రోజురోజుకూ పెరుగిపోతున్నాయి. బాలేశ్వర్ జిల్లాలో ఇటీవల విద్యార్థిని ఆత్మాహుతి చేసుకున్న సంఘటన యావత్ దేశాన్ని కదిలించింది. బాధితురాలు బీజేపీని ఎంపీ, స్థానిక అధికారులను సంప్రదించింది. ఒడిశా ముఖ్యమంత్రి, ఉన్నత విద్యా మంత్రికి ట్వీట్ చేసింది. అందరూ ఆమెకు వెన్నుపోటు పొడిచారు. ఆమె ఒక స్టూడెంట్, ఏబీవీపీలో చురుకైన సభ్యురాలు. అలాగే పూరీ జిల్లాలో 15 ఏళ్ల బాలికకు దుండగులు నిప్పంటించారు. దాదాపు 20 రోజుల క్రితం భువనేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ ను ఐదుగురు కొట్టారు. ఈ ఘటనలను చూస్తే ఒడిశాలో బీజేపీ అరాచక, చట్టవిరుద్ధ పాలన నడుస్తుందో తెలుస్తుంది. పూరి రథయాత్ర సమయంలో జరిగిన తొక్కిసలాట, అనేక అంశాలను పార్లమెంట్?లో లేవనెత్తుతాం" అని సస్మిత్ పాత్రా తెలిపారు.

### 'అందుకే భారత్ కు ఏ దేశం మద్దతు లేదు'

భారత విదేశాంగ విధానం విఫలమైందన్నారు ఎస్పీ నాయకుడు రామ్ గోపాల్ యాదవ్. అందుకే ఆపరేషన్ సిందూర్ విషయంలో భారత్?కు ఏ దేశం మద్దతు ఇవ్వలేదని ఆరోపించారు. "నేను నాలుగు ముఖ్యమైన అంశాలను అఖిలపక్ష సమావేశంలో లేవనెత్తాను. మొదటిది- పహల్గాం ఉగ్ర దాడి, నిఘా వైఫల్యం. రెండోది- ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్- పాక్ యుద్ధాన్ని తానే ఆపినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పారు. దానిపై వివరణ. మూడోది- భారతదేశ విదేశాంగ విధానం పూర్తిగా విఫలమైంది. మన స్నేహపూర్వక దేశాల సంఖ్య పెరిగి, శత్రు దేశాల సంఖ్య తగ్గినప్పుడు విదేశాంగ విధానం విజయవంతమవుతుంది. ఆపరేషన్ సిందూర్?కు ప్రపంచంలో ఏ దేశం భారత్?కు మద్దతు ఇవ్వలేదు. 1965లో పాక్?తో యుద్ధం జరిగింది. కానీ ఏ ముస్లిం దేశం ఇండియాకు వ్యతిరేకంగా లేదు. 1971లో జరిగిన ఇండో-పాక్ యుద్ధం, కార్గిల్ వార్ సమయంలోనూ ఏ ముస్లిం దేశం భారత్?కు వ్యతిరేకంగా లేదు. కానీ ఇప్పుడు ఎవరూ మనతో లేరు. ఇప్పుడా పరిస్థితి లేదు. అన్నింటికంటే ప్రమాదకరమైన విషయం ఏమిటంటే ఇప్పుడు భారత్?లో ప్రజాస్వామ్యం పూర్తిగా అంతం కానుంది. బిహార్?లో ఎస్ఐఆర్ జరుగుతోంది. దీంతో బిహార్ లో కోట్లాది మంది ప్రజల ఓట్లను తొలగిస్తున్నారు." అని రామ్ గోపాల్ యాదవ్ తెలిపారు.

### ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం

పార్లమెంటు వర్షాకాల సమావేశాలు నేపథ్యంలో కేంద్రం ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశానికి కాంగ్రెస్ ఎంపీలు గౌరవ్ గోగోయ్, కె. సురేశ్, జైరాం రమేశ్, శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే, కేంద్ర మంత్రి అనుప్రియ పటేల్, ఎన్ సీపీ (ఎస్ పీ) ఎంపీ సుప్రియా సూలే, బీజేపీ నేత రవి కిషన్ సహా మరికొందరు నాయకులు అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్నారు. అలాగే ఎస్ పీ, వైసీపీ, జేడీయూ, ఏఐఏడీఎంకే, సీపీఎం, డీఎంకే ప్రతినిధులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

### 'ఝార్ఖండ్ పై కేంద్రం సవతి తల్లి ప్రేమ'

ఝార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) ఎంపీ మహువా మాజీ అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఝార?ండ్ పట్ల కేంద్ర ప్రభుత్వం చూపుతున్న వివక్ష పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఖనిజాలు సమృద్ధిగా ఉన్నప్పటికీ, దేశంలోని అత్యంత పేద రాష్ట్రాల్లో ఝార?ండ్ ఒకటిగా ఉందని ఆమె విమర్శించారు. "ఝార?ండ్ చాలా ధనిక రాష్ట్రం. ఇక్కడ ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. కానీ దేశంలోని మూడు పేద రాష్ట్రాలలో ఒకటిగా నిలిచింది. దురదృష్టవశాత్తు, ఝార?ండ్ పట్ల కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను చూపుతోంది. రైతులు, మహిళల కోసం తాము ప్రారంభించిన పథ కాల అమలుకు కేంద్రం అండగా ఉండాలి." అని మహువా మాజీ తెలిపారు.

### పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలి సెషన్

పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి పార్లమెంటు సమావేశాలు (వర్షకాల సమావేశాలు) జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సర్వత్రా ఆసక్తి నెలకొంది. కేంద్ర సర్కార్?ను విపక్షాలు పలు అంశాలపై ప్రశ్నించే అవకాశం ఉంది. ఆఖరిగా ఈ ఏడాది జనవరి 31న మొదలైన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు, ఏప్రిల్ 4న ముగిశాయి. ఆ సెషన్ లో వక్ఫ్ సవరణ బిల్లుతో సహా అనేక బిల్లులు ఆమోదం పొందాయి.

### ఈ బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం

రాబోయే వర్షాకాల సమావేశాల్లో, మణిపుర్ జీఎస్టీ (సవరణ) బిల్లు 2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు 2025, ఐఐఎం (సవరణ) బిల్లు 2025, పన్ను చట్టాలు (సవరణ) బిల్లు, 2025, జియో హెరిటేజ్ సైట్స్ అండ్ జియో రెలిక్స్ (సంరక్షణ, నిర్వహణ) బిల్లు 2025, గనులు, ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లు 2025, జాతీయ క్రీడా పాలన బిల్లు 2025, జాతీయ డోపింగ్ నిరోధక (సవరణ) బిల్లు సహా పలు బిల్లులను సభలో ప్రవేశపెట్టాలని అధికార పక్షం యోచిస్తోంది.

## రూ.కోటి నజరానా ప్రకటన

# రాహుల్ సిప్లిగంజ్‌కు బోనాల గిఫ్ట్

**టీమీడియా, జులై20, ఢిల్లీ బ్యూరో :**

ప్రముఖ తెలుగు సింగర్? రాహుల్ సిప్లిగంజ్‌కు తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి నజరానా ప్రకటించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.కోటి ప్రోత్సాహం అందజేస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం పాతబస్తీ బోనాల సందర్భంగా తాజాగా రూ.కోటి ప్రోత్సాహకాన్ని ప్రకటించారు. రాహుల్ సిప్లిగంజ్ స్వయం కృషితో ఉన్నత స్థాయికి చేరుకున్నారని, యువతకు ఆదర్శమని ఈ సందర్భంగా సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో ఇటీవల హైదరాబాద్?లో ఘనంగా నిర్వహించిన గద్దర్? అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో సీఎం రేవంత్? రెడ్డి రాహుల్? సిప్లిగంజ్?కు సాయం చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరారు. 'హైదరాబాద్ పాతబస్తీ? పిల్లోడు రాహుల్ సిప్లిగంజ్? అద్భుతంగా పాడి ఆస్కార్? అవార్డ్? పొందే వరకు వెళ్లాడు. అతడికి గద్దర్ పురస్కారం దక్కలేదని, ప్రతిభకు తగ్గట్లుగా అవార్డుగానీ, మరో ప్రోత్సాహకంగానీ ఇవ్వాలని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆర్థిక మంత్రి భట్టిగారిని కోరుతున్నాను' అని విజ్ఞప్తి చేశారు. దానికి భట్టి విక్రమార్క అక్కడే సానుకూలంగా స్పందించారు. తాజాగా తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాల సందర్భంగా రాహుల్?కు నజరానా ప్రకటించారు.రంగమార్తాండ సినిమాలోనూ నటుడిగా రాహుల్? : నాటు నాటు, బొమ్మోలే ఉన్నదిరా




మిగతా 3లో...

# ఏపీ లిక్కర్ కేసులో జగన్ పేరు ప్రస్తావన...

## సిట్ ప్రిలిమినరీ ఛార్జ్‌షీట్‌లో కీలక అంశాలు

**టీమీడియా, జులై20, అమరావతీ బ్యూరో:**

ఏపీ లిక్కర్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. లిక్కర్ కేసులో సిట్ ప్రైమరీ ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. ప్రాథమిక ఛార్జ్‌షీట్‌లో వైసీపీ అధినేత జగన్ పేరును ప్రస్తావించడం కాక రేపుతోంది. వరుస పరిణామాలతో లిక్కర్ కేసు ఏపీ పాలిటిక్స్‌లో మరింత హీట్ పెంచుతోంది. ఒకవైపు ఎంపీ



మిగతా 3లో..

# పగిలిన తలలు..చిందిన రక్తం

## టైగర్ జోన్‌లో మళ్లీ ఉద్రిక్తతలు!

**టీమీడియా,**

**జులై20,ఆదిలాబాద్:**

కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో మళ్లీ పోడు రగడ భగ్గుమంది. ఆదిలాబాద్ జిల్లా కేశవపట్నంలో అటవిశాఖపై పోడు రైతులు తిరగబడ్డారు. పోడు వ్యవసాయం చేస్తున్న భూముల్లో అటవిశాఖ అధికారులు మొక్కలు నాటేందుకు ప్రయత్నించడంతో ముల్తానీ పోడు రైతులు దాడులకు దిగారు. మా భూములను లాక్కొని మొక్కలు నాటుతామంటే ఊరుకునేది లేదంటూ ముల్తానీ పోడు రైతులు రాళ్లు, కర్రలతో అటవిశాఖ అదికారులు, సిబ్బందిపై దాడికి దిగారు. అడ్డొచ్చిన పోలీస్ సిబ్బంది పై సైతం దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 11 మందికి గాయాలవగా.. అటవిశాఖ, పోలీస్ శాఖకు చెందిన ప్రభుత్వ వాహనాలు ధ్వంసం అయ్యాయి. గాయాలపాలైన సిబ్బందిని ఇచ్చోడ, ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో అలర్ట్ అయిన పోలీసులు పెద్ద ఎత్తున భారీ బలగాలతో కేశవపట్నం చేరుకుంటున్నారు.ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం కేశవపట్నం, సిరిచేల్మా అటవీ ప్రాంతంలో పోడు రగడ రెండు దశాబ్దాలుగా నివురుగప్పిన నిప్పులా కొనసాగుతోంది. తాజాగా ఈ నెల 5న సిరిచెల్మ, బాబ్జిపేట్ బీట్ పరిధిలోని 172, 174 కంపర్ట్మెంట్ లలోని పోడుభూములలో మొక్కలు నాటేందుకు వెళ్తున్న అటవీ అధికారులను కేశవపట్నం గ్రామస్థులు పోడు రైతులు చెల్కగుడ వద్ద అడ్డుకున్నారు. మూడు దశాబ్దాలుగా సాగు చేస్తున్న ఈ భూములు తామవేని కేశవపట్నం గ్రామాస్థులు పట్టుబట్టగా, అవి అటవీ భూములని ఎట్టి పరిస్థితుల్లోను మొక్కలు నాటి తీరుతామని అటవీ అధికారులు స్పష్టం చేశారు. దీంతో రగడ రాజుకుంది. మధ్యాహ్నం వరకు ఇటు అధికారులు, అటు గ్రామస్థులు ఎవరు వెనక్కు తగ్గకపోవడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఉన్నతధికారులతో మాట్లాడి అటవీ అధికారులను వెనక్కి పంపించడంతో పరిస్థితి సద్దుమణిగింది.



అయితే అటవీఅధికారులు వనమహోత్సవంలో భాగంగా ఈనెల 18 , 19 న మరోసారి మొక్కలు నాటేందుకు ప్రయత్నించారు. ఈ సారి కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలోని కేశవపట్నం పంచాయితీ బాబ్జిపేట బీట్ 71, 72 కంఫార్ట్మెంట్ లోని 60 ఎకరాల అటవి భూముల్లో మొక్కలు నాటేందుకు ప్రయత్నించారు. దీంతో ఎదురు తిరిగిన పోడు రైతులు పోడు భూములను కాపాడుకునేందుకు రాళ్లు , కర్రలతో అటవిశాఖ, పోలీసు శాఖ సిబ్బంది పై దాడికి యత్నించారు. ఈ దాడిలో 11 మందికి పైగా గాయాలయ్యాయి. పోలీస్ సిబ్బంది తలలు పగిలాయి. అటవిశాఖ , పోలీస్ శాఖ వాహనాల అద్దాలు ధ్వంసమయ్యాయి. రాళ్ల దాడితో ఒక్కసారిగా భయాందోళనలకు గురైన అటవిశాఖ సిబ్బంది పోలీసుల రక్షణ వలయంలో ఇచ్చోడ చేరుకున్నారు. ఈ ఘటనపై సీరియస్ అయిన పోలీసు శాఖ ఆందోళనకారులను గుర్తించేందుకు పెద్ద ఎత్తున రంగంలోకి దిగింది. ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సమక్షంలో ఘటన స్థలానికి చేరుకున్నారు పోలీసులు. రాళ్ల దాడితో కేశవపట్నం నివురుగప్పిన నిప్పులా మారింది.

# వైభవంగా లాల్ దర్వాజ బోనాల జాతర

- కుమ్మరిబోనం సమర్పించడంతో ప్రారంభం
- పట్టువస్త్రాలు సమర్పించిన భట్టి విక్రమార్క

**టీమీడియా, జులై20,హైదరాబాద్ బ్యూరో :**

తల్లిని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. బోనాలు సమర్పించి సల్లంగా సూడమ్మ అని ప్రార్థిస్తున్నారు. తెల్లవారుజామున కుమ్మరిబోనం సమర్పించడంతో మహంకాళి బోనాలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం తరఫున ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని పునీతులయ్యారు.భాగ్యనగరం బోనమెత్తింది. అమ్మల కన్నా మాయమ్మ సల్లంగా సూడమ్మ అంటూ భక్తులు లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారిని దర్శించుకుంటున్నారు. వర్షాలు కురవాలని పిల్లాపాపలు, పాడి, పంటలు బాగుండాలని వేడుకుంటున్నారు. బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. తెల్లవారుజామున కుమ్మరిబోనం సమర్పించడంతో ప్రారంభమైన బోనాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. భక్తుల బోనాలు, శివసత్తుల ఆటలు, పోతరాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయిప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు : ప్రభుత్వం తరపున ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ముదిరాజ్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. పీసీసీ అధ్యక్షుడు సహా కాంగ్రెస్ పార్టీ పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా పలువురు నేతలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధికి కావాల్సిన నిధులు అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. రాష్ట్రాన్ని అగ్రపథాన నిలపాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో ఆషాఢ బోనాలు చివరి అంకానికి చేరాయి. నాలుగో ఆదివారమైన ఇవాళ నిర్వహించే ఈ వేడుకల్లో అమ్మవారికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ బంగారు బోనం సమర్పించారు. కేంద్రమంత్రి బండిసంజయ్, బీజేపీ ఎంపీ లక్ష్మణ్, మాధవీ లత మహంకాళిని దర్శించుకున్నారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్? నాయుడు, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో తులతూగాలని, ఆయురారోగ్యాలు చేకూర్చాలని వేడుకున్నామన్నారు.





### పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు

అమ్మవారి దర్శనం కోసం భక్తులకు 3 ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. 12 వందల మంది పోలీసులతో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు. 300 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి జాయింట్ కమాండ్ కంట్రోల్ రూం ద్వారా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. ఆషాఢ బోనాల పండగ వేళ జంటనగరాల్లో పండగవాతావరణం నెలకొంది. హైదరాబాద్ చార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మవారికి మంత్రి కోమటిరెడ్డితో కలిసి పొన్నం ప్రభాకర్ పట్టువస్త్రాలు సమర్పించారు.బోరబండలో పోచమ్మ ఆలయాన్ని మంత్రి తుమ్మల దర్శించుకున్నారు. అంబర్‌పేట, నారాయణగూడ విఠల్‌వాడీ ఆలయాల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పూజలు చేశారు. అంబర్ పేట మహంకాళి అమ్మవారికి ప్రభుత్వం తరపున నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ బోనం సమర్పించారు. కార్వాన్ దర్బార్ మైసమ్మకు బీఆర్?ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కాంక్షించారు.

# సిబ్బందిపై దాడులను ఉపేక్షించేది లేదు

- చట్ట ప్రకారం కఠిన చర్యలు
- జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్





**టీ మీడియా, జులై 20, ఖమ్మం బ్యూరో :**
అటవీ భూముల ఆక్రమణ, అటవీ అధికారులు, సిబ్బందిపై దాడులను ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ ఒక ప్రకటన లో తెలిపారు. ఖమ్మం అటవీ డివిజన్, కారేపల్లి ఫారెస్ట్ రేంజ్, తాళ్లగూడెం సెక్షన్, ఊట్కూరు నార్త్ బీట్ చీమలపాడు రిజర్వ్ ఫారెస్ట్ లోని 50 హెక్టార్లకు పైగా అటవీ భూమిలో 2020-21 సంవత్సరంలో అటవీ శాఖచే 59.54 లక్షల వ్యయంతో మొక్కలు నాటించడం జరిగిందని అటవీ అధికారి అన్నారు. ఎర్రబొడు, మాణిక్యారం గ్రామాలకు చెందిన వ్యక్తులు, ఇట్టి ప్రదేశంలో ఏపుగా పెరిగిన 33848 చెట్లను ధ్వంసం చేసి, 45.30 లక్షల రూపాయల మేర అటవీశాఖ కు నష్టం చేయడం జరిగిందన్నారు. ఇట్టి విషయమై 2022-25 లో 40 మందికి పైగా నిందితులపై 8 పిఓఆర్ కేసులు బుక్ చేయడం జరిగినట్లు తెలిపారు. ఈ నెల 16న అటవీ ఆక్రమణల నిరోధానికి తాళ్లగూడెం మహిళా ఫారెస్ట్ సెక్షన్ అధికారిణి డి. శిల్ప, బీఆర్. పురం ఫారెస్ట్ సెక్షన్ అధికారులు డి. చక్రవర్తి లు చీమలపాడు రిజర్వ్ ఫారెస్ట్ లోకి వెళ్లగా ఆక్రమణదారులు కారం పొడి కళ్ళలో చల్లుతూ, రాళ్లు రువ్వుతూ, దూషణలు చేస్తూ అధికారులపై దాడికి పాల్పడ్డారు. ఇట్టి ఘటనలో పాల్గొని, అటవీ అధికారులు, సిబ్బందిపై దాడి చేసిన 16 మంది నిందితులపై ఎఫ్ఐఆర్ నెం. 195/2025 ని నమోదు చేయడం జరిగిందని జిల్లా అటవీ అధికారి తెలిపారు. దీనితో పాటు 2775 మొక్కల ధ్వంసం, రూ. 3,91,275 ల నష్టం కలిగినందున అటవీ నేరం క్రింద పిఓఆర్ 10-7/2020, తేది. 17.7.2025 ను అటవీ శాఖచే నమోదు చేయడం జరిగిందన్నారు. అటవీ అధికారులు, ఆ రోజు సిబ్బంది పై దాడి జరగగా, కొన్ని పత్రికలలో గిరిజనులపై అటవీ అధికారులు దాడి చేసినట్లు ప్రచురించడం పూర్తిగా అవాస్తవమని జిల్లా అటవీ అధికారి అన్నారు. దాడికి గురయ్యిన అధికారి డి. చక్రవర్తి గిరిజన కమ్యూనిటీకి చెందినవారన్నారు. గిరిజనులపై అటవీ శాఖ దాడి చేసిందనే నకిలీ వార్తలను సహించేది లేదని జిల్లా అటవీ అధికారి అన్నారు. ఘటనలో పాల్గొన్న వారిలో మహిళలు కొద్ది మంది మాత్రమే ఉన్నట్లు, గిరిజనేతరులే ఎక్కువ మంది ఉన్నారని అన్నారు. అడవులు పర్యావరణ సమతుల్యత కాపాడతాయని, మానవాళికి ఎన్నో విధాలుగా అడవులు ఉపయోగపడతాయని, భూముల ఆక్రమణ చేయడం, అటవీ అధికారులు, సిబ్బంది పై దాడి చేయరాదని, అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా అటవీ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

- పోడుకు హక్కులు కల్పించాలి
- ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర నేత కారం పుల్లయ్య

**టీ మీడియా,జులై20, సింగరేణి (కారేపల్లి):**
ఖమ్మం జిల్లాలో ఐటిడిఏ లేక గిరిజనులకు సంక్షేమ ఫలాలు అందటం లేదని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ లు డిమాండ్ చేశారు. శనివారం కారేపల్లి మండలం లో సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా మారావు అధ్యక్షతన జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ ఏన్కూరు కేంద్రంగా ఖమ్మం జిల్లాలో ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధికి బాటలు వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏళ్ల తరబడి సేద్యం చేస్తున్న పోడుకు ప్రభుత్వం హక్కులు కల్పించకపోవడంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు పోడు సాగు చేస్తున్న వారందరికీ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. హక్కులు లేక పోడు దారులకు, ఫారెస్ట్ అధికారులకు మధ్య ఘర్షణలు జరుగుతున్నాయని, వాటిని నివారించాలని కోరారు. మాణిక్యారం-ఎర్రబోడు ప్రాంతంలో పోడు దారులపై పెట్టిన కేసులు ఎత్తి వేయ్యాలని,అటవీశాఖ అధికారులు హామీ ఇచ్చినట్లు ప్లాంటేషన్ పోడుకు ప్రత్యామ్నాయ పోడు ను చూపటం ద్వారా వివాదానికి తెరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు కరపటి సీతారాములు కిన్నెర రామచంద్రయ్య, బండ్ల జోగయ్య, ఎల్లెబోయిన రాఘవులు, ఎరిపోతు భద్రయ్య, కరపటి లక్ష్మయ్య, పాయం ఎర్రయ్య, కుర్సం శీను, కరపటి సీతమ్మ, చరప వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల కల ప్రభుత్వం నెరవేర్చింది

- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**టి మీడియా, జూలై 20,అశ్వారావుపేట:**
అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం పట్ల ఎంతగా కట్టుబడి ఉందో మళ్లీ ఒకసారి చాటిచెప్పిందని,ఇందులో భాగంగా ములకలపల్లి మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు జారె ఆదినారాయణ నూతనంగా మంజూరైన కొత్త రేషన్ కార్డులను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో కాలంగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న అనేక మంది నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరగడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే మూడు సంవత్సరాలలో మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తామని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని దీవించాలని ప్రజలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మూడో ఉచిత కుట్టు శిక్షణా బ్యాచ్ ప్రారంభం

**టీ మీడియా,జూలై 20,బొమ్మకల్:**
బొమ్మకల్ గ్రామంలో గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం మూడో బ్యాచ్ సోమవారం ప్రారంభం కానుంది. ఈ శిక్షణలో పాల్గొనదలచిన ఆసక్తి గల మహిళలు తక్షణమే పేరు నమోదు చేసుకోవాలని శిక్షకురాలు పండుగ సౌమ్య ఆదివారం తెలియజేశారు. ఈ కోర్సులో పాల్గొనే వారికి కేవలం ?6,750 మాత్రమే చెల్లించి కుట్టు యంత్రాన్ని పొందే అవకాశం ఉంది. అదేవిధంగా, శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికేట్‌తో పాటు ఉద్యోగ ప్లేస్‌మెంట్ అవకాశాలు కూడా కల్పించనున్నారు. ఈ శిక్షణకు సంబంధించి మరిన్ని వివరాలకు శిక్షకురాలు పండుగ సౌమ్యను సంప్రదించవచ్చు. ఫోన్ నంబర్:9347982610





## హజ్ యాత్రికులకు సన్మానం

- -కాంగ్రెస్ పార్టీ నాయకులు

**టీ మీడియా,జూలై 20, పెబ్బేరు:**
జీవిత కాలంలో ఎంతో పవిత్రంగా అలాగే సహసోపేతంగా భావించే హాజ్ యత్ర కు పెబ్బేరు నుండి బయలు దేరుతున్న జామే మసీద్ ఇమామ్. ఇబ్రహీంసాహెబ్. సోహెల్(గౌస్)లి గార్ల ను పెబ్బేరు పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో,శాలువా ,పూల మాలలతో ఘనంగా సన్మానించి,ఎంతో పవిత్రమైన హాజ్ యాత్ర ను ఎలాంటి అవంతరాలు లేకుండా విజయవంతంగా పూర్తి చేసుకోవాలని కోరారు.. కార్యక్రమం లో పెబ్బేర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ్ వర్ధన్ రెడ్డి మండలం సీనియర్ నాయకులు బురమోని రాములు యాదవ్,దయాకర్ రెడ్డి,సర్వేష్,వెంకట రమణ,మైనార్టీ నాయకులు షకీల్, బాషా,బునాదీపురం నరేందర్,5,8,12వార్డ్ ఇంచార్జి లు శివ కుమార్,జాంగిర్,రంగం నర్సింహా,సత్యా నారాయణ రెడ్డి నాయకులు బలరాం నాయక్,శ్రీరాములు,గంధం ఉత్తమ్,బద్రు,ప్లంబర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో మార్నింగ్ వాక్

**టీ మీడియా, జులై 20, వనపర్తి బ్యూరో :**
వనపర్తి మునిసిపల్. 5వ వార్డులో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పగిడాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అదివారం 5వ వార్డు ఇందిరా కాలనీలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వార్డులో ఉన్న సమస్య లను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాకనాటి కృష్ణయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ 5.19.20. వార్డుల ఇంచార్జీ కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈరపోగు శ్రీనివాస్, సోమనాథ్, గందం బాలు,శ్రీను, అనీల్, నర్సింహ, ఉషన్,రాజు, బాబు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన సినీ బృందం

**టిమీడియా, జులై20,హైదరాబాద్ :**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హీరో దుల్కర్ సల్మాన్, నిర్మాతలు స్వప్న దత్ చెరుకూరి సుధాకర్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో ఆయన్ను కలిసి.. కాసేపు ముచ్చటించారు. మలయాళ నటుడు దుల్కర్ టాలీవుడ్‌లోనూ మంచి క్రేజ్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. నేరుగా తెలుగులో ఆయన నటించిన 'మహానటి', 'సీతారామం', 'లక్కీ భాస్కర్' మంచి విజయం అందుకున్నాయి. ప్రస్తుతం 'కాంత', 'ఆకాశంలో ఒక తార' తదితర సినిమాల్లో నటిస్తున్నారు.



# మైసమ్మ తల్లికిమంత్రి వివేక్ బోనం

- అమ్మవారికి 250 సమర్పించిన కమిటీ సభ్యులు

**టీ మీడియా, జులై 20, రామకృష్ణాపూర్:**
క్యాతనపల్లి మున్సిపాలిటీ బొక్కలగుట్ట దగ్గర ఉన్నటువంటి గాంధారి మైసమ్మ ఆలయం వద్ద ఆషాడ మాస బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. పోతరాజు విన్యాసాలతో,జోగినీలు భక్తి పారవశ్యంతో అమ్మవారికి బోనం సమర్పించారు. ముఖ్యఅతిథిగా మంత్రి వివేక్ వెంకటస్వామి పోలీస్ బందోబస్తు మధ్య బోనం చెల్లించి,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొక్కల గుట్టలో 21 సంవత్సరాల నుండి ఆషాడమాస బోనాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రం లోని ప్రజలందరూ క్షేమంగా ఉండాలని,వర్షాలు బాగా పడి రైతులకు పంటలు బాగా పండాలని,ఎవరికి ఎలాంటి హాని కలగకుండా అందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. ప్రజా పాలన ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ సిబ్బంది కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయడం జరిగిందని మంచిర్యాల డిసిపి భాస్కర్,ఏసిపి రవికుమార్, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, ఆర్కెపి ఎస్సై రాజశేఖర్,పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.



## సీతారామ నీటితో చెరువులు నింపాలి

- సిపిఎం నాయకుడు బాల నర్సయ్య

**టి మీడియా, జూలై 20, పినపాక ప్రతినిధి:**
సీతారామ ప్రాజెక్టు నీటితో ముందుగా అశ్వాపురం మండలంలో అన్ని చెరువులను నింపిన తర్వాతే, ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగానికి సాగునీరు పారించాలని సిపిఎం అశ్వాపురం మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పగడాలఅశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగినసమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు సర్గం బాలనర్సయ్య మాట్లాడుతూ, మండలంలో వర్షాలు లేక చెరువులు అన్నీ ఎండిపోతుంటే ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు నీటిని ఇతర ప్రాంతాలకు తరలించకపోవడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. మండల రైతుల గోస ఈ ప్రభుత్వానికి అవసరం లేదా అని ప్రశ్నించారు. ప్రాజెక్టు నిర్మించిన స్థానిక మండలం,జిల్లా రైతాంగానికి నీరందించి, తర్వాత ఇతరప్రాంతాలకునీరుతీసుకెళ్తేబాగుంటుందని, లేనియెడల రాజకీయాల కతీతంగా రైతులను సమీకరించి భవిష్యత్తులో సీతారామ ప్రాజెక్టు పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ పోరాటంలో రైతాంగ మొత్తం పాల్గొనాలని విజ్ఞప్తి చేసినారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పాయం నరసింహారావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు దండి రాములు, పినికేసి సుధాకర్ రెడ్డి,బద్ధం శంబిరెడ్డి. మోకాల రమేష్. బొమ్మ రాతి రామయ్య, బొడ్డు రాములు పాల్గొన్నారు.



## బహుముఖ ప్రజ్ఞాశాలి బైరోజు చంద్ర శేఖర్

- సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్

**టీ మీడియా, జులై 20, వనపర్తి బ్యూరో :**
మనిషికి చిత్తశుద్ధి ఉంటే ఎంతటి లక్ష్యాన్నైన సాధించవచ్చని చూపిన బహుముఖ ప్రజ్ఞాశాలి బైరోజు చంద్ర అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. ఆదివారం సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో నిన్న సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నుండి శిల్ప కళా రంగంలో ప్రతిభా పురస్కార అందుకున్న శిల్పి బైరోజు చంద్ర శేఖర్ ను వనపర్తి లో అదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఎంతటివారైనా తాము అనుకున్నది సాధించాల%శీ%టే ఆ వృత్తి అంశం పట్ల అంకితభావం ఉండాలని అలా బైరోజు చంద్ర శేఖర్ సాహితీ వేత్త వ్యాఖ్యాతనే గాక తమ కులవిద్య అయిన శిల్పకళలో కూడా చిన్నప్పటి నుండి చక్కటి ప్రతిభను సాధించారని వివరించారు. శిల్పిగా నాలుగు దశాబ్దాలకు పైగా దాదాపు వంద దేవాలయాలకు దేవతా ప్రతిమలను తయారు చేశారని తెలిపారు. ఆయన తయారు చేసిన దేవతా మూర్తులు ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే గాక హైదరాబాద్ ఆదిలాబాద్ నల్గొండ కర్నూల్ జిల్లాలలోని ఆలయాలలో పూజలందు కుంటున్నాయని పేర్కొన్నారు. ఇన్నాళ్ల బైరోజు సేవలను తెలుగు యూనివర్సిటీ వారు గుర్తించి రూ. 20116/- ల నగదుతో ప్రశంసా పత్రంతో రాష్ట్ర కార్మిక ఉపాధి కర్మాగార గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ చేత సత్కరించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో కవుల కందూరు నారాయణ రెడ్డి, సందాపురం బిచ్చయ్య, పానగల్ మండల విద్యాశాఖాధికారి బత్తుల శ్రీనివాసులు, ఎసిజిఈ గణేష్ కుమార్, జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు వరప్రసాదరావు, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ సురేందర్ రెడ్డి, గాయకులు ఎంఏ సత్తార్, దేశి రాములు, గంధం నాగరాజు, బండారు శ్రీనివాస్, ఉపాధ్యాయులు దర్శన్ కుమార్, డా.నరేష్ కుమార్, ఉప్పరి తిరుమలేశ్,బొజ్జిబాబు, రాజ శేఖర్, డా. శ్యాం సుందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయ చైర్మన్కి అభినందనల వెల్లువ

**టి మీడియా, జూలై 20,కొత్తగూడెం:**
నూతనంగా నియమితులైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబుని కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడెం నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్, నాతరగ నరేష్. ఈ సందర్భంగా గ్రంథాలయాల్లో పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తెచ్చినట్లు ,ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



## మల్లెలమడుగులో పట్టపగలే చోరీ


**20 తులాల బంగారం అపహరణ**

**టి మీడియా, జూలై 20, పినపాక ప్రతినిధి:**
అశ్వాపురం మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న కొండా తిరుపతయ్య ఇంట్లో ఆదివారం మధ్యాహ్నం దొంగలు 20 తులాల బంగారాన్ని దోచుకెళ్లారు. తిరుపతయ్య లక్ష్మీ దంపతులు భద్రాచలంలో నివాసం ఉంటున్న వారి కుమార్తె ఇంటికి వెళ్లి వచ్చేసరికి, దొంగలు వీరు నివాసం ఉండే ఇంటి వెనకాల తలుపులు, బేడాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి. బీరువాలో సుమారు లక్షా యాభై వేల రూపాయలు నగదు ఉన్నప్పటికీ, నగదు ముట్టుకోకుండా కేవలం బంగారం మాత్రమే అపహ రించుకొని పోయారు. బాధితులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా, సిఐ అశోక్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. పట్టపగలు, దంపతులు కేవలం నాలుగు గంటలు ఇంట్లో లేని సమయంలో దొంగతనం జరగడంతో పక్కా తెలిసిన వాళ్లే, దొంగతనానికి పాల్పడి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



## పోలంపల్లిలో మెడికల్ క్యాంప్

**టీ మీడియా,జులై20, సింగరేణి (కారేపల్లి) :**
సింగరేణి కాలరీస్ సంస్థ ఆధ్వర్యంలో కారేపల్లి మండలం సింగరేణి ప్రభావిత గ్రామమైన పోలంపల్లిలో ఆదివారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పిఎస్ఆర్ యూత్ జిల్లా నాయకులు జర్పుల ధోని నాయక్ కృషితో వైద్య శిబిరంను యూపీఎస్ గేట్ పోలంపల్లితండా స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ ఈసం కృష్ణయ్య ప్రారంభించారు. ఈ శిబిరానికి వృద్ధులు, మహిళలు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆరోగ్య సమస్యలను అనుభవజ్ఞులైన వైద్యులకు చూపించుకుని, అవసరమైన సలహాలు పొందారు. వారికి ఉచితంగా ఔషధాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిఎం కృష్ణయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను అందించడంలో సింగరేణి సంస్థకు ఉన్న అచంచలమైన నిబద్ధత ఉందన్నారు. సింగరేణి సంస్థ ద్వారా వైద్య శిబిరాలు, శిక్షణలు, చైతన్య కార్యక్రమాలు వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ నరసింహారావు, స్టాఫ్ నర్స్ కవిత, ఫార్మసిస్ట్ సలీం లు సేవలందించారు. ఈ కార్యక్రమంలో పీఎస్ఆర్ యూత్ నాయకులు జర్పుల ధోనీ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, పోలంపల్లి మాజీ సర్పంచ్ ధారావత్ భద్రు, యువజన నాయకులు జర్పుల రాజ్ కుమార్, వినోద్, రాజేందర్, వినాయక్, భద్రాజీ, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మేడేలేశ్వర స్వామి,పోచమ్మ తల్లి బోనాలు

**టీ మీడియా,జులై 20,గోదావరిఖని :**
మేడిపల్లి గ్రామంలో రజక సేవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆషాడ మాసం పోచమ్మ తల్లి బోనాలు, రజక కుల దైవం మడేలేశ్వర స్వామి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఎన్టిపిసి పట్టణ రజక సేవా సంఘం అధ్యక్షుడు పుసాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మేడిపల్లి గ్రామంలోనీ రజక మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాలను నెత్తిన పెట్టుకొని పోచమ్మ ఆలయం,మడేశ్వర స్వామి ఆలయంకు చేరుకొని బోనాలను, నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా,ఎన్టిపిసి పట్టణ రజక సేవ సంఘం అధ్యక్షులు పూసాల శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రతి ఆషాఢ మాసంలో రజకులు పోచమ్మ తల్లికి,మడేలేశ్వర స్వామికి బోనాలను సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఆ పోచమ్మ తల్లి,మడేలేశ్వర స్వామి ఆశీస్సులు రజక కులస్థులపై ఉండాలని కోరుకున్నారు. రజకులు ఆర్థికంగా,రాజకీయంగా, విద్యా పరంగా ఎదిగేలా తల్లి దీవించాలని,అలాగే రజక కుల పిల్లలు బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని అమ్మవారు దేవించాలని కోరుకున్నారు. ప్రభుత్వ పరంగా కూడా రజక కులస్తులకు అందాల్సిన ప్రోత్సాహకం అందేలా అందరం ఐకమత్యంగా ఉండాలన్నారు. మేడిపల్లి గ్రామంలో మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కోసం రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో మంచి నాయకుణ్ణి ఎన్నుకుందామని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి మల్లేష్,పాటాల మల్లేష్, అభిషేక్,రజక సంఘం కుల బాంధవులు నస్పూరి శ్రీనివాస్,నస్పూరి భూమయ్య,నస్పూరి గోపాల్,పారుపల్లి వెంకటేష్,దొడ్డిపట్ల పోశం, కొత్తకొండ లక్ష్మణ్,పూసల సత్యనారాయణ,దొడ్డిపట్ల బాపన్న,పారుపల్లి రాజయ్య,కొత్తకొండ లక్ష్మణ్, పెనుగొండ సత్తయ్య,జనగామ శంకర్, నస్పూరి కోటేష్,పెనుగొండ గణేష్,నస్పూరి చిన్న రాజయ్య,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# విలేకరి హత్యకు సుపారీ

• పొరపడి మరో వ్యక్తిపై హత్యాయత్నం



**టిమీడియా, జులై20, అనకాపల్లి :**
తనవద్ద బంగారం, డబ్బు తీసుకుని తిరిగి ఇవ్వకుండా ఇబ్బందిపెడుతూ తనకు మరోవ్యక్తితో వివాహేతర సంబంధం ఉందంటూ కుటుంబ సభ్యులకు చెప్పి గొడవలకు కారణమైన వ్యక్తిని చంపించాలని ఓ మహిళ పన్నాగం వేసింది. దీనికోసం రూ.లక్ష సుపారి ఇవ్వగా, నిందితులు పొరపడి అసలు వ్యక్తి కాకుండా మరొకరిపై హత్యాయత్నం చేశారు. పోలీసుల రంగప్రవేశంతో పథకం బెడిసికొట్టింది. ఈ ఘటన అనకాపల్లి జిల్లాలో జరిగింది.న్యాయం చేస్తానన్న విలేకరి : ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను జిల్లాలోని ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు సర్కిల్ కార్యాలయంలో డీటీసీ డీఎస్పీ మోహనరావు విలేకరులకు వెల్లడించారు. అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరానికి చెందిన మేడిశెట్టి నూకేశ్వరికి పాయకరావుపేట మండలం వెంకటనగరానికి చెందిన వ్యక్తితో ఆరేళ్ల క్రితం వివాహమైంది. భర్తతో విభేధాలు రావడంతో మూడేళ్ల క్రితం విడిపోయింది. భర్తపై పాయకరావుపేటలో పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డుకు చెందిన ఓ న్యూస్ ఛానల్ విలేకరి పోలీసులతో మాట్లాడి న్యాయం చేస్తానని నూకేశ్వరిని నమ్మించాడు. దీంతో ఆమె అతనికి 6.5 తులాల బంగారం, రూ.లక్ష నగదు ఇచ్చింది.

**వివాహేతర సంబంధం బట్టబయలు**

కొన్ని నెలలకు వీరిద్దరి మధ్య విభేధాలు రావడంతో డబ్బు, బంగారం తిరిగి ఇవ్వాలంటూ విలేకరిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కోపం పెంచుకున్న ఆ విలేకరి నూకేశ్వరికి బ్రి పైడిరాజుతో వివాహేతర సంబంధం ఉన్న విషయాన్ని పైడిరాజు భార్యకు చెప్పేశాడు. దీంతో ఇరు కుటుంబాల మధ్య గొడవలు జరిగాయి. వీటన్నింటికి కారణమైన విలేకరిని హత్య చేయించాలని నూకేశ్వరి, పైడిరాజు భావించారు.
పొరపాటున మరొవ్యక్తిపై హత్యాహత్నం : కాకినాడ జిల్లాలోని తుని ప్రాంతానికి చెందిన సాగర్ సామియేలు అలియాస్ శ్యామ్, కేసరపూడి జాను ప్రసాద్, రాయుడు రాజ్‌కుమార్‌ను సంప్రదించి ఇందుకోసం ఒప్పందం చేసుకున్నారు. దీంతో ఈ నెల 11న వారి ముగ్గురికి అడ్డురోడ్డులోని విలేకరి ఇంటిని చూపించారు. వారు అదే రోజు రాత్రి మద్యం తాగి అతన్ని హత్య చేయాలని వచ్చి, పొరపాటున పక్కింటిలో ఉన్న ఈగలపాటి నాగేశ్వరరావుపై రాడ్డుతో దాడి చేసి అక్కడి నుంచి పారిపోయారు. నాగేశ్వరరావుపై జరిగిన దాడి కేసు విచారణ చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించారు.

**ఐదుగురు నిందితులు అరెస్ట్**

అడ్డురోడ్డు సమీపంలోని ఓ లేఅవుట్‌లో ఐదుగురు నిందితులు ఉన్నారని తెలుసుకుని సీఐ రామకృష్ణ, ఎస్సై విభీషణరావు సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. వీరిని విచారించగా సుపారీ హత్యగా తేలింది. వీరి నుంచి ఇనుప రాడ్డు, మొబైల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామని, ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్ తరలిస్తున్నామని తెలిపారు. వారం రోజుల్లో కేసును ఛేధించిన సీఐ, ఎస్సై, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

## రాహుల్ సిప్లిగంజ్‌కు బోనాల గిఫ్ట్

(మొదటిపేజీ తరువాయి...)

పోరి, కాలేజ్ బుల్లోడా, రంగా రంగా రంగస్థలానా వంటి సినిమా పాటలు, 'ఓ నా రాహులా', బోనాలు, వినాయక చవితి తదితర ప్రైవేటు ఆల్బమ్స్?తో రాహుల్ ఆడియన్స్?ను అలరించారు. సీనియర్ దర్శకులు కృష్ణవంశీ డైరెక్షన్?లో వచ్చిన రంగమార్తాండ సినిమాతో నటుడిగానూ ఆకట్టుకున్నారు.

**కాలేజీ బుల్లోడాతో స్టార్ట్?**

నాగచైతన్య హీరోగా నటించిన జోష్ సినిమాలో కాలేజీ బుల్లోడా పాటతో సినిమాల్లోనూ పాడటం మొదలుపెట్టాడు రాహుల్ సిప్లిగంజ్. జూనియర్ ఎన్టీఆర్ దమ్ములో వాస్తు బాగుందే, టైటిల్ సాంగ్, రాజమౌళి డైరెక్షన్?లోని ఈగలో ఈగ ఈగ ఈగ, రామ్?చరణ్? రచ్చలో సింగరేణి ఉంది బొగ్గే పండింది, రానా దగ్గుబాటి కృష్ణం వందే జగద్గురుమ్‌లో బళ్లారి బావ, షిర్డీ సాయిలో వస్తున్నా బాబా, నితిన్ నటించిన ఛల్ మోహన రంగాలో పెద్ద పులి, నా పేరు సూర్య ఇరగ ఇరగ, పడి పడి లేచే మనసులో ఉరికే చెలి చిలకా, మహేశ్? బాబు మహర్షిలో పాల పిట్టా, అగ్ర దర్శకుడు పూరి జగన్నాథ్? ఇస్మార్ట్ శంకర్‌లో బోనాలు, నటి ఐశ్వర్య రాజేశ్? కౌసల్యాకృష్ణమూర్తిలో రాకాసి గడుసు పిల్లా, త్రివిక్రమ్ దర్శకత్వంలోని అల వైకుంఠపురములోలో ఓమైగాడ్ డాడీ వంటి పాటలు ఉన్నత స్థానానికి వెళ్లేలా చేశాయి.

**నాటు నాటు**

ఇక రాహుల్ సిప్లిగంజ్? జీవితంలో అతి ముఖ్యమైన, ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల ప్రజలను స్టెప్పులేసేటట్లు చేసింది ఆర్?ఆర్?ఆర్?లోని నాటు నాటు సాంగే. తెలుగు చలన చిత్ర పరిశ్రమను ప్రపంచానికి తెలియజేసిన ఈ సినిమాలోని నాటు నాటు పాటకు ఆస్కార్? అవార్డు దక్కిన విషయం తెలిసిందే. ఆ పాట అందరికీ చేరువవ్వడంలో రాహుల్? సిప్లిగంజ్? ముఖ్య పాత్ర పోషించారు.



### మున్నూరు కాపు ఉద్యోగులకు సరైన పోస్టింగ్‌లు ఇవ్వడం లేదు

• ఆర్జేసి కృష్ణ

**టీ మీడియా, జులై 20, ఖమ్మం బ్యూరో :**
మున్నూరు కాపు ఉద్యోగులకు సరైన పోస్టింగ్ లు ఇవ్వడం లేదు అని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు.తెలంగాణ మున్నూరు కాపు ఉద్యోగులు, విశ్రాంత సంఘం 3వ వార్షోత్సవ సమావేశం ఆదివారం జరిగింది.సమావేశానికి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ కానీ,రెవిన్యూ కానీ ఏ డిపార్ట్మెంట్ అయినా మున్నూరు కాపు లకు సరైన పోస్టింగ్ లు ఇవ్వడం లేదు అని అన్నారు.గతంలో జిల్లాలో రెవిన్యూ లో కలెక్టరు లు గా,పోలీసు శాఖలో ఎస్పీలుగా,విద్యా శాఖలో డి ఇ ఒ లుగా పనిచేసి వారిసేవలుఅందించిరాణించారన్నారు.ప్రస్తుతం ప్రాధాన్యత గల పదవుల్లో వారు ఉండకుండా అడ్డుపడుతున్నారని తెలిపారు. గతంకంటే ప్రస్తుతం ఈ వివక్ష ఎక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిని ప్రతీ ఒక్క కులస్తుడు గమనిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మున్నూరు కాపు కులస్థుల లకు సముచిత స్థానం కల్పించేలా సరైన పోస్టింగ్ లు ఇవ్వాలని,లేని యెడల భవిష్యత్ లో తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రభుత్వ మున్నూరుకాపు ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పెద్దబోయిన నాగరాజు,సెక్రటరీకర్నాటి సోమయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ రాకం శ్యామ్ బాబు,ట్రెజరర్ దేవిసెట్టి వెంకటేశ్వర్లు,అసోసియేట్రప్రధాన సలహాదారుకనకం జనార్ధన్ సభ్యులు,అచ్యుత్,రాజోలు శ్రీశైలం,నిమ్మల మురళీ,రంగా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

### ప్రజల మధ్య ఉండే నాయకులకు మద్దతు

**టీ మీడియా, జులై 20, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణంలో వనపర్తి పట్టణంలో దయానంద్ ముదిరాజ్ 24 వ వార్డులో యువ నాయకులు వజ్రాల రమేష్ ను అదివారం అభిందించారు. ఏ పదవి అధికారం లేకపోయిన ఒంటరిగా ప్రజా సమస్యలను వారి సమస్యలుగా భావించి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజా మన్నలను పొందుతు కాలనీ అభివృద్ధి లో తన వంతు భాధ్యతతో ముందు ఉంటున్నాడు. వనపర్తి పట్టణంలో ఇలాంటి నాయకులకు తగిన ప్రోత్సాహం



అందించిన ట్లయితే నాయకత్వం పటిష్టత తో పాటు పట్టణ అభివృద్ధి చెందుతుంది.సాధారణ కుటుంబం నుంచి వచ్చిన రమేష్ విద్యార్థులకు విద్యపై ప్రోత్సహిస్తు తనకు సాధ్యమైన వరకు సహాయ%శీ% అందిస్తున్నారు.రేపటి స్థానిక ఎన్నికలో ఎన్నికల ముందు వచ్చే నాయకులకు స్వస్తి పలికాలి . పార్టీలకు అతీతంగా ప్రజా సేవే లక్ష్యంగా ఉన్న నాయకులను ఆశతో కాదు ఆశయం తో నాయకులకు ప్రజలు మద్దతు తెలుపుతారని ఆశిస్తున్నామని తెలిపారు.ఉన్నత స్వభావం కష్టపడే తత్వం ఉన్న వారికి పార్టీలతో సంబంధం లేకుండా మద్దతు ఇవ్వడానికి మేము సిద్ధం ప్రజా నాయకులను గెలిపించుకునే బాధ్యత ప్రజలదే అని తెలిపారు.



### యూరియా ఇబ్బందులు కలగకూడదు

• వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్

**టిమీడియా, జులై20, మాగనూరు :**
రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలకుండా చూసుకోవాలని నారాయణపేట్ జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ అన్నారు. ఆదివారం మాగనూరు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతు ఆగ్రో సేవ కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీలు చేశారు.రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా, ప్రస్తుత అవసరాలకు మేర రైతులు యూరియా కొనుగోళ్లు చేయాలన్నారు. చాలా మంది రైతులు ముందస్తుగానే రెండవ, మూడవ దఫా ఎరువులు కొని దాచుకుంటున్నారు. అలా కాకుండా ఎప్పుడు అవసరం ఉంటే అప్పుడే కొనుగోలు చేయాలని కోరారు. మార్కెట్ నుండి ఎప్పటికప్పుడు యూరియా సరఫరా చేస్తాం అని తెలిపారు.ప్రస్తుతం ప్రాథమిక వ్యవసాయ సహకారం కేంద్రంలో 1500 బస్తాలు, రైతు ఆగ్రో సేవా కేంద్రంలో 500 బస్తాల యూరియా అందుబాటులో ఉందని, ప్రతిరోజు కూడా వస్తూ ఉంటుందని, రైతులు అధైర్య పడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాగనూరు మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్. పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి రైతు అగ్రో సేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నార

# ఎంపీ మిథున్‌రెడ్డికి రిమాండ్

• రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలింపు



**టిమీడియా, జులై20,విజయవాడ బ్యూరో :**
ఏపీ మద్యం కుంభకోణం కేసులో వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. ఆగస్టు 1 వరకు మిథున్‌రెడ్డికి రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మిథున్‌రెడ్డిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు అధికారులు తరలించారు. ఆయన్ని జైలుకు తరలిస్తున్నారన్న సమాచారంతో పెద్ద ఎత్తున వైఎస్సార్సీపీ కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నేరుగా వాహనంలోనే జైలు లోపలికి తీసుకెళ్లిపోయారు. దీంతో పార్టీ శ్రేణులు క్రమంగా అక్కడి నుంచి వెనుదిరిగారు.ఇప్పటివరకు అరెస్టైన నిందితులను సిట్ ఆగస్టు 1న కోర్టులో ప్రవేశపెట్టనుంది. మద్యం కేసులో ఇరువైపు వాదనలు విన్న అనంతరం ఈ మేరకు న్యాయమూర్తి నిర్ణయం తీసుకున్నారు. సిట్ తరఫున న్యాయవాది కోటేశ్వరరావు వాదనలు వినిపించగా, మిథున్‌రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది నాగార్జునరెడ్డి వాదనలు వినిపించారు.29 కారణాలను నివేదించిన సిట్ : తొలుత వైద్యపరీక్షల అనంతరం విజయవాడ ఏసీబీ కోర్టు జడ్జి ముందుకు వైఎస్సార్సీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని ప్రవేశపెట్టారు. మద్యం కేసులో మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు జడ్జి ముందు హాజరుపర్చారు. మిథున్‌రెడ్డి అరెస్టుకు 29 కారణాలను సిట్ అధికారులు కోర్టుకు నివేదించారు. సెక్షన్ 409, 420, 120 (బీ), రెడ్‌విత్ 34, 37, ప్రివెన్షన్ ఆఫ్ కరెప్షన్ యాక్ట్ కింద 7, 7ఏ, 8, 13(1)(బీ), 13(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మిథున్‌రెడ్డికి రిమాండ్ విధించాలని సిట్ తరఫు న్యాయవాదులు కోరారు. మద్యం కేసు మనీ ట్రైల్‌లో మిథున్‌రెడ్డి పాత్రపై స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని కోర్టుకు నివేదించారు.

**ఏ2 వాసు దేవరెడ్డి, ఏ3 సత్యప్రసాద్**

అదే విధంగా ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్‌పై గ్రౌండ్ ఆఫ్ అరెస్ట్‌లో సిట్ కీలక అంశాలు పేర్కొంది. మద్యం కేసులో మిథున్‌రెడ్డి నేరం చేసినట్టు ప్రాథమికంగా గుర్తించామని, మద్యం కేసు మొదలు నుంచి అమలు వరకు మిథున్‌రెడ్డి ప్రధాన కుట్రదారు అని తెలిపింది. సత్యప్రసాద్‌కు నాన్ కేడర్ ఐఏఎస్‌గా పదోన్నతి ఇస్తామని కుట్ర అమలు చేయించారని, మద్యం కేసులో ప్రభుత్వ ఉద్యోగి సత్యప్రసాద్ ఏ3గా ఉన్నట్లు కోర్టు దృష్టికి తీసుకొచ్చిట్లు సిట్ వెల్లడించింది.మద్యం స్కామ్ అమలు కోసమే సత్యప్రసాద్‌ను ప్రత్యేక అధికారిగా నియమించారన్న సిట్, ఏ2 వాసు దేవరెడ్డి, ఏ3 సత్యప్రసాద్‌లను మిథున్‌రెడ్డి నేరుగా ప్రభావితం చేసినట్లు సిట్ పేర్కొంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖలో కీలక బాధ్యతల్లో ఇద్దరు అధికారులూ ఉన్నారని, రాష్ట్ర ఆదాయానికి భారీ నష్టం చేకూరేలా మిథున్‌రెడ్డి సూచనలు చేశారని కోర్టు దృష్టికి సిట్ తీసుకొచ్చింది.

**మిథున్‌రెడ్డి తరఫు లాయర్ల వాదనలు**

మిథున్‌రెడ్డి మూడుసార్లు ఎంపీగా, ప్యానెల్ స్పీకర్‌గానూ పనిచేశారని ఆయన తరఫు లాయర్లు వాదించారు. మిథున్‌రెడ్డి అరెస్టు విషయంలో స్పీకర్‌కు సమాచారం ఇవ్వలేదన్నారు. మిథున్‌రెడ్డి వై కేటగిరీ భద్రత కలిగిన ఎంపీ అని, రిమాండ్ విధిస్తే భద్రత దృష్ట్యా నెల్లూరు జైలులో ప్రత్యేక బ్యారక్ కోరారు. అయితే గుంటూరు సబ్ జైలుకు రిమాండ్ ఇవ్వాలని సిట్ న్యాయవాదులు కోరారు. పోలీస్ కస్టడీకి తీసుకోవాల్సి ఉన్నందున సబ్ జైలులో రిమాండ్ ఇవ్వాలంటూ సిట్ లాయర్లు కోర్టుకు తెలిపారు.అంతకుముందు వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్?రెడ్డికి విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించారు. రక్తపోటు, షుగర్, ఈసీజీ వంటి సాధారణ వైద్యపరీక్షలను చేపట్టారు. సుమారు అరగంటపాటు వైద్యపరీక్షలు నిర్వహించిన అనంతరం రిపోర్టులు వచ్చిన తర్వాత మిథున్ రెడ్డిని కోర్టుకు తరలించారు. మిథున్ రెడ్డిని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చే క్రమంలో పోలీసులు గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. క్యాజువాల్టీ వార్డులోకి ఎవరినీ అనుమతించకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. వైద్యపరీక్షలు అనంతరం ఎంపీ మిథున్ రెడ్డిని న్యాయస్థానానికి తరలించారు.మద్యం ముడుపుల కేసులో ఏ4గా మిథున్ రెడ్డి అరెస్టు కాగా, ఈ కేసులో ఇప్పటివరకు అరెస్టయిన వారిలో 12వ నిందితుడు. మద్యం పాలసీ రూపకల్పన, మద్యం ముడుపుల నెట్?వర్క్?ను అమలు చేయడంలో మిథున్ రెడ్డిది కీలకపాత్ర అని సిట్ భావిస్తోంది. పేరున్న కంపెనీల బ్రాండ్లను తరిమేసి సొంత డిస్టిలరీలతో నాసిరకం బ్రాండ్ల తయారీ ద్వారా మిథున్ రెడ్డి లబ్ధి పొందారనేది మరో ఆరోపణ. మొత్తం మీద ఈ కేసులో ఎంపీ స్థాయి వ్యక్తికి కోర్టు రిమాండ్ విధించడంతో, మద్యం ముడుపుల కేసు దర్యాప్తు మరింత ఊపందుకునే అవకాశం ఉంది.

**ఈ కేసులో అరెస్టైన తొలి ప్రజాప్రతినిధి**

మద్యం కుంభకోణం ప్రధాన కుట్రదారుల్లో ఒకరు, ఈ కేసులో కీలక నిందితుడైన పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 8 వరకు గంటల వరకూ సుదీర్ఘంగా ప్రశ్నించిన దర్యాప్తు అధికారులు, విచారణకు ఆయన ఏ మాత్రం సహకరించకపోవటంతో నిర్బంధంలోకి తీసుకున్నారు. ఈ మేరకు మిథున్‌రెడ్డి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. ఈ కేసులో అరెస్టైన తొలి ప్రజాప్రతినిధి ఆయనే.జగన్ సర్కార్ హయాంలో నూతన మద్యం విధానం ముసుగులో దోపిడీకి కుట్ర, అమలుకు ఏర్పాట్లు, వైఎస్సార్సీపీ ముఠా సభ్యులకు దిశానిర్దేశం చేయటంలో పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిదే 'మాస్టర్ మైండ్' అని సిట్ దర్యాప్తులో గుర్తించింది. డిస్టిలరీలు, సరఫరా కంపెనీల నుంచి ముడుపుల వసూళ్ల కోసం రాజ్ కెసిరెడ్డితో కలిసి హవాలా నెట్‌వర్క్ రూపొందించటంతో పాటు వసూలు చేసిన మొత్తాల్ని 'బిగ్‌బాస్'కు చేర్చటంలో మిథున్?రెడ్డి కీలక పాత్ర పోషించారని తేల్చింది.పలు డిస్టిలరీలను గుప్పిట్లో పెట్టుకుని సొంత బ్రాండ్ల మద్యం తయారు చేయించి లబ్ధి పొందటమే కాకుండా, ముడుపుల డబ్బులను ప్రతి నెలా రూ.5 కోట్ల చొప్పున వాటాగా పొందారని దర్యాప్తులో వెల్లడైంది. వీటన్నింటికీ కీలక ఆధారాలు లభ్యమవటంతో మిథున్?రెడ్డిని అరెస్టు చేశారు. ఇప్పటికే మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్?ను సుప్రీంకోర్టు, హైకోర్టు కొట్టేసిన విషయం తెలిసిందే. తాజాగా మిథున్?రెడ్డిని నేడు కోర్టులో హాజరుపరిచగా, కోర్టు రిమాండ్ విధించింది.



### తుది శ్వాస వరకు ప్రజల కోసమే

• మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

**టీ మీడియా జులై 20 పాలేరు ప్రతినిధి**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంన్నర కాలంలోనే కాంగ్రెస్ నాయకులు అధికార పార్టీని వీడి ప్రతిపక్ష పార్టీలో చేరుతున్నారంటే ఆ పార్టీ పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమని పాలేరు మాజీ శాసన సభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు.తిరుమలాయపాలెం మండలంలోని రాజారం గ్రామంలో అధికార పార్టీకి చెందిన నలభై కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి ఆదివారం కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన వారికి గులాభి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం మాజీ సర్పంచ్ కందాళ క్రాంతి కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కందాళ మాట్లాడుతూ తన ఆశయం ప్రజా సేవని,తుది శ్వాస వరకు ప్రజల కోసమే పని చేస్తానని చెప్పారు.ఐదేళ్లు ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో పార్టీలకి,కులాలకు అతీతంగా అవకాశం ఉన్నంత వరకు ప్రజల సంక్షేమం కోసం పని చేశానని తెలిపారు.డబుల్ బెడ్ రూం ఇండ్లు,సంక్షేమ పథకాలు,విద్యార్థుల ఉన్నత చదువులు, పాఠశాలలు,ఆలయాలు నిర్మాణం కోసం పార్టీలు చూడకుండానే సాయం అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

#### రాబోయే గెలుపుకి నాంది

సాధారణంగా నాయకులు అధికార పార్టీలోకి ఆకర్షితులవ్వడం సర్వ సాధారణం కాని,గత అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో పాలేరు ఎమ్మెల్యే,స్థానిక మంత్రి,ఎంపీ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన రాజారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీని వీడుతున్నారంటే కాంగ్రెస్ పార్టీ నాయకత్వం పై,పాలన పైఆపార్టీవారు ఎంతవ్యతిరేకతతో ఉన్నారోతెలిసి పోతుందన్నారు. అధికార పార్టీని వీడి బిఆర్ఎస్ లో చేరడం రాబోయే ఎన్నికల గెలుపుకి నాంది అని తెలియజేశారు.పార్టీలో చేరిన వారు ఎలాంటి భయ బ్రాంతులకి గురికావాల్సిన అవసరం లేదని కందాళ ఉపేందర్ రెడ్డి అండగా ఉంటాడని,అర్ధరాత్రి ఫోన్ చేసిన స్పందిస్తానని వారికి హామీ ఇచ్చారు.పార్టీలో చేరిన వారిలో సామచంద్రా రెడ్డి,బాణాల వెంకట రెడ్డి,మద్ది ప్రశాంత్ రెడ్డి,సామ చంటి,మెట్టు భరత్,సునీల్, రంగాపురం రవి, ఉపేందర్, కొమ్ము ఐలయ్య, మల్లయ్య, భిక్షం, పేర్ల గణేష్, గుండాల రామయ్య, కసాగాని వినయ్, మందాడి నరేందర్, మల్లేష్, రవి, పూర్ణ, నాగరాజు తో పాటుగా మరికొందరు చేరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న,మాజీ ఎంపీపీ ఆలుదాసు ఆంజనేయులు,నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు రంగాపురం బాలకృష్ణ గౌడ్,మాజీ ఎంపీటీసీ శంకర్,మాజీ సర్పంచ్ లు శ్రీను,వెంకన్న, సురేష్, దేవేందర్ రెడ్డి, ఆర్మీ రవి, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

### ఏపీ లిక్కర్ కేసులో జగన్ పేరు ప్రస్తావన...

(మొదటి పేజీ తరువాయి..)


మిథున్‌రెడ్డి అరెస్ట్, మరోవైపు ప్రాథమిక ఛార్జ్‌షీట్ దాఖలు.. అందులో మాజీ సీఎం జగన్ పేరుండడం.. ఇలా ఏపీలో లిక్కర్ కేసులో ఒకే రోజు సంచలనాలు క్రియేట్ అయ్యాయి. లిక్కర్ కేసులో 305 పేజీలతో ప్రాథమిక ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసిన సిట్.. పలు కీలక అంశాలు పొందుపర్చింది. ప్రైమరీ ఛార్జ్‌షీట్‌లో జగన్ పేరు ప్రస్తావించింది. ఆయనకు తెలిసే లిక్కర్ స్కామ్ జరిగిందని పేర్కొంది. కేసులో మరో 8 మందిని నిందితులుగా చేర్చింది. సైమన్ ప్రసన్, కొమ్మారెడ్డి అవినాష్, అనిల్‌రెడ్డి, సుజల్ బెహ్రాన్, మోహన్, రాజీవ్, బొల్లారం శివ, ముప్పిడి అవినాష్ అనే 8మంది పేర్లను జత చేసింది. తాజా జాబితాతో లిక్కర్ కేసులోని నిందితుల సంఖ్య 48కి చేరింది.ఈ కేసులో ఇప్పటికే 11మందిని అరెస్ట్ చేసిన సిట్.. వారిని అనేక సార్లు విచారించింది. వాళ్ల వాంగ్మూలాలు, రిమాండ్ రిపోర్టులు, వందకు పైగా ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికలు, ఎలక్ట్రానిక్ పరికరాలను జత చేసి కోర్టుకు సమర్పించారు. 268మంది సాక్షులను విచారించి సేకరించిన సమాచారంతోపాటు 62 కోట్ల రూపాయలను సీజ్ చేసినట్లు పేర్కొంది. మరో 20 రోజుల్లో రెండవ ఛార్జ్‌షీట్ దాఖలు చేసే అవకాశం ఉంది. అయితే.. ఏపీ లిక్కర్ కేసులోని నిందితులంతా జగన్‌కు పరిచయస్తులేనని ప్రైమరీ ఛార్జ్‌షీట్‌లో సిట్ పేర్కొనడం ఆసక్తిగా మారింది.మరోవైపు.. ఏపీ మద్యం కేసులో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. లిక్కర్ కేసులో ఏ4గా ఉన్న మిథున్‌రెడ్డిని దాదాపు 6గంటలకు పైగా విచారించిన సిట్ అధికారులు.. నోటీసు ఇచ్చి అరెస్ట్ చేశారు. ఈ కేసులో మిథున్‌రెడ్డిది కీలక పాత్ర పోషించినట్లు సిట్ భావిస్తోంది. లిక్కర్ అమ్మకాలను ఆన్‌లైన్ నుంచి మాన్యువల్‌కి మార్చడం వెనక మిథున్‌రెడ్డి పాత్ర ఉందంటోంది. లిక్కర్ లావాదేవీలను మిథున్‌రెడ్డి పూర్తిగా తన నియంత్రణలోకి తీసుకున్నట్టు ఆరోపించింది. సొంత బ్రాండ్స్ మార్కెట్లోకి ప్రవేశపెట్టి వసూళ్ల నెట్‌వర్క్‌లో మిథున్‌రెడ్డి కీలకంగా వ్యవహరించారంటోంది సిట్. మిథున్‌రెడ్డి అరెస్ట్‌తో ఏపీ లిక్కర్ కేసులో ఇప్పటివరకు అరెస్ట్ అయినవారి సంఖ్య 12కు చేరింది.ఇదిలావుంటే.. ఇది ముమ్మాటికీ రాజకీయ కక్షతో పెట్టిన కేసే అన్నారు ఎంపీ మిథున్‌రెడ్డి. ఇలాంటి కేసులు ఎక్కువ కాలం నిలబడవని గుర్తు చేశారు. తాత్కాలికంగా రాక్షస ఆనందం పొందుతుందంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి పరిస్థితులనైనా ధైర్యంగా ఎదుర్కొంటానని స్పష్టం చేశారు మిథున్‌రెడ్డి. బైట్%ొ% పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, వైసీపీ ఎంపీ

### స్థానిక ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకు షాక్

**మాదపురం కాంగ్రెస్ పార్టీ నుండి బి.ఆర్.ఎస్ లోకి పది కుటుంబాలు చేరిక**

**టీ మీడియా జులై 20 ముదిగొండ**
ముదిగొండ మండల పరిధిలోని మాదాపురం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రెడ్డి మల్ల సత్యనారాయణ నివాసంలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ ఎంపీటీసీ భర్త గుద్దటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పది కుటుంబాలు ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరటం జరిగింది.మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మా రెడ్డి,మాజీ ఎంపీపీ సామినేని హరి ప్రసాద్,ఎస్సీ సెల్ జిల్లా నాయకులు బంక మల్లయ్య, పార్టీ కార్యదర్శి గడ్డం వెంకట్.బిసి సెల్ మండల అధ్యక్షుడు తోట ధర్మ, తోటమల గురుమూర్తి, బి ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. వచ్చే స్థానిక ఎన్నికల కలిసికట్టుగా పని చేసి విజయం సాధించాలని కోరారు, ఈ కార్యక్రమంలో మాదాపురం ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది

### సీపీఐ జిల్లా కార్యదర్శి ,సహాయకార్యదర్శిగా దండి సురేష్, జమ్ముల జితేందర్ రెడ్డి



**టిమీడియా, జులై20,మధిర :**
సీపీఐ ఖమ్మం జిల్లా నూతన కార్యదర్శిగా దండి సురేష్ ఎన్నికయ్యారు. అదేవిధంగా జిల్లా సహాయ కార్యదర్శిగా జమ్ముల జితేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. రెండు రోజులపాటు మధిరలో జరిగిన పార్టీ 23వ మహాసభలు ఆదివారం సాయంత్రం ముగిశాయి మహాసభలలో 91 మందితో కౌన్సిల్ ను, 29 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో భాగంగానే జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన దండి సురేష్ ను ఎన్నికున్నారు.ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురానికి చెందిన సురేష్ విద్యార్థి దశలో ఏఐఎస్ఎఫ్ లో పనిచేశారు. ఆ తర్వాత ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. సహాయ కార్యదర్శిగా ఎన్నికైన జితేందర్ రెడ్డి చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో జన్మించారు. విద్యార్థి యువజన ఉద్యమాలలో పనిచేసిన ఆయన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘంలో సుదీర్ఘకాలం జిల్లా, రాష్ట్ర బాధ్యతలను నిర్వర్తించారు ప్రస్తుతం సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పనిచేస్తున్నారు, వీరిద్దరు ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు పార్టీ వెల్లడించింది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు, నాయకులు భాగం హేమంతరావు మహమ్మద్ మౌలానా తదితరులు నూతన నాయకత్వాన్ని అభినందించారు.